విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 20, మార్చి 2025

## హంద్రీనీవా లైనింగ్ ఆపాలి

**విశాలాంధ్ర-ఉరవకొండ :** హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను ప్రభుత్వం తక్షణమే నిలుపుదల చేసి వెడల్పు పనులు ప్రారంభించాలని శాసన మండలిలో బుధవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైనింగ్ చేయడం వల్ల అనంతపురం జిల్లాలో రైతులు వేసుకున్న బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని ఇది ఉద్యాన రైతుల పాలిట శాపంగా మారబోతోందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని లైనింగ్ పనులు తక్షణమే నిలుపుదల చేసి కాలువ వెడల్పు పనులు చేయడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

## 23న ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర-ఉరవకొండ :** ఈనెల 23వ తేదీన ఆదివారం ఉరవకొండలో ఆర్డిటి రీజనల్ ఆఫీస్ ఆవరణలో ఉచిత కంటి, గుండె ఆపరేషన్లు, గొంతు, చెవి, మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి వ్యవస్థాపకులు మీనుగా గోపాల్, రాష్ట్ర అధ్యక్షులు సాకే రమేష్ తెలిపారు. బుధవారం ఉరవకొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ శాంతిరామ్ ఆసుపత్రి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం ఉన్న వారిని గుర్తించి లేజర్ ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులను తీసుకురావాలన్నారు.

## మానవ రుగ్మతలకు ఔషధం యోగ..

**విశాలాంధ్ర-జేఎన్టీయూఏ :** మానవ రుగ్మతలకు ఔషధం వంటిది యోగాని రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య పేర్కొన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో ఉద్యోగులకు బోధన, బోధనేతర ఉద్యోగులకు పతంజలి యోగా పీటం ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ఫ్రీ ఇంటిగ్రేటేడ్ యోగా తెరఫీ శిక్షణ నిర్వహించారు. యోగా శిక్షకులు శ్రీ రిత్ దేవ్ గురూజీ మాట్లాడుతూ.. మెదడు, ఆత్మ ఇలా అన్నింటిని వృద్ధి చేయడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరు సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పతంజలి తెరఫీ ప్రతినిధులు రవి, శర్మ, గోవింద రెడ్డి పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు పనులు ప్రారంభం

**విశాలాంధ్ర, బొమ్మనహాల్ :** గత ఏడాది నవంబర్ మాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా నేమ్మకల్లు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీ మేరకు రూ. 2.10 కోట్లతో 50 సీసీ రోడ్లు, రూ.1 కోట్లతో 100 డ్రైనేజీలు పనులను పంచాయతీరాజ్ ఈఈ గార్లపాటి ప్రభాకర్ రెడ్డి, డీఈఈ సుధాకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసులు, బొమ్మనహల్ తహసిల్దార్ మునివేలు ప్రారంభించారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారని ఎప్పుడైనా గ్రామాన్ని తనిఖీ చేయవచ్చని పనుల్లో తప్పక నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. సింగల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, పిఆర్, ఆర్డబ్ల్యూఎస్ జెఈలు జగదీష్, శ్రీనివాస నాయక్, టిడిపి నాయకులు గాలి బసప్ప, రవి, కొత్తపల్లి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

## సారా తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు..

**విశాలాంధ్ర-శింగనమల :** జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, శ్రీ నాగ మద్దయ్య సమక్షంలో సారా నిర్మూలనలో భాగంగా బుధవారం శింగనమల మండలంలోని నాగుల గుడ్డం తండాలో నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డిలు.. సారా తాగడం వల్ల కలిగే అనర్థాలను అనారోగ్య సమస్యల గురించి వివరించారు. ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన, రవాణా చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నవోదయం ప్రచారరథాన్ని నాగులగుడ్డం తాండా, కె.కె.తాండా, నార్పల మండలంలోని గుగూడు గ్రామంలో వీధి వీధినా తిప్పి డబ్బు కళాకారుల చేత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డప్పు కళాకారులు జానపద పాటలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షఫీ, కానిస్టేబుల్లు గిరీష్‌కుమార్, రంగనాయకులు, జిలాన్, రాధమ్మ, కోమల, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, మహిళా పోలీస్ పాల్గొన్నారు.

## హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలి

**విశాలాంధ్ర -బ్యూరో అనంతపురం:** ప్రభుత్వ లిక్కర్ గోదాముల్లో పనిచేసే హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.కె.కృష్ణుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ గోదాములో జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లిక్కర్ గోదాముల్లో పనిచేసే హమాలీలు ధీర్ఘకాలంగా చాలా తక్కువ కూలీ తో పని చేస్తున్నారని లోడింగ్, అన్ లోడింగ్ కూలి రెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అనేక దఫాలుగా కోరామని, ఇక్కడ పనిచేసే కార్మికులకు డ్రస్ కోడ్ పెట్టాలని వాటిని ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండు చేశారు. కార్మీకులచే పని అధికంగా చేయించుకొని తక్కువ కూలి చెల్లించడం అన్యాయమని దశల వారిగా ఆందోళనకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఏఐటీయూసీ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి** : మార్చి 22,23 తేదీల్లో జరిగే ఏఐటీయూసీ జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కృష్ణుడు కోరారు. కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల పై పోరాట పటిమపై శిక్షణ ఉంటుందని తప్పకుండా హాజరు కావాలని కోరారు. యూనియన్ నాయకులు రాంబాబు, వెంకటేశులు, ఆది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయం తనిఖీ

**విశాలాంధ్ర-నార్పల :** మేజర్ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం డివిజనల్ పంచాయతీ అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి విజయ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, 2025-2026, సంబంధించి ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, అంగడి లైసెన్సులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ కలిసి ఇంటి పన్నులు వసూలు చేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల సచివాలయం సెక్రటరీలు చరణ్ శ్రీనివాసులు, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కారికుల సమస్యలు పరిష్కరించాలి..

- ఏపీ కల్లుగీత పనివారుల సంఘం నాయకులు

**విశాలాంధ్ర-అనంతపురం :** కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారికి ఏపీ కల్లుగీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో ఏపీ చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సిలింగమయ్య, ఆంధ్రప్రదేశ్ కల్లు గీత పనివారల సంఘం ఈ.సంగమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.రఘు బుధవారం జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖిల భారత కల్లు గీత పనివారల సంఘం అనుబంధం మేము అనంతపురము జిల్లా మండలాల్లో కల్లుగీత కార్మికులను కలిసినప్పుడు మా దృష్టికి గుర్తింపు కార్డులు ఎన్నిమార్లు అడిగినా ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఒకసారి ఎక్సైజ్ వారిని కలిసి మాకు గుర్తింపు కార్డులు ఇప్పించాలని కోరినట్లు వెల్లడించారు.

అలానే జిల్లాలో ఈత వనాలు అంతరించిపోతున్నాయి అన్నారు. మాకు గవర్నమెంట్ ఈత విత్తనాలు సప్లయ్ చేయాలన్నారు.. మీరు ఈత వనాలను గుర్తించి ఈత విత్తనాలు సప్లయ్ చేయాలన్నారు . ఎక్కడైనా టిఎఫ్‌టి లైసెన్సు అప్లయ్ చేసుకుంటే మాకు కల్లుగీత టెస్టింగ్ పెట్టి మమ్ములను గుర్తించి మాకు టిఎఫ్‌టి లైసెన్సు ఇవ్వాలన్నారు. టిసిఎస్‌లో మెంబర్షిప్ కోరిన యెడల వారిని గుర్తించి వారికి కూడా టెస్టింగ్ పెట్టి వారిని గుర్తించి టిసిఎస్‌లో మెంబర్‌గా చేర్చాలన్నారు. గీత కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని కోరారు. మా సమస్యలు న్యాయబద్ధమైనవి.. కావున తమరు మా కల్లు గీత కార్మికులకు అడిగిన సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి సి.వి. హరికృష్ణ, నాగప్ప, కల్లుగీత పనివాళ్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ.సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి ..

– జెడ్ బిఎన్ఎఫ్ డిపిఎం లక్ష్మానాయక్

**విశాలాంధ్ర - అనంతపురం క్రైం:** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ముందుకు రావాలని జెడ్ బి ఎస్ ఎఫ్ డి పిఎం లక్ష్మణ నాయక్ అన్నారు. బుధవారం రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కురు గుంట పుడమిసిరి క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేసిన లక్ష్మా నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణించడం సంతోషకరమన్నారు. వ్యవసాయ రంగంతో మొదలుకొని అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉండటం ఈ సమాజానికి ఎంతో అవసరం అన్నారు. జిల్లాలో రైతు ఆత్మహత్యలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పరిటాల శైలజా, పిఆర్‌డి ఎస్ఎస్ జీఓ డైరెక్టర్ పద్మజా, రెడ్స్ డైరెక్టర్ భానుజా సేయి ట్రీస్, ఫౌండే షన్ నుండి మనోహర్‌మహిళా రైతులు మారితూ ఒంటరీమహిళలు వారు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు. మహిళలకు రెడ్స్ సంస్థ తరుపున జిల్లాలో రైతు ఆత్మ హత్య చేసుకొన్న 30 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి విలువజేసే నిత్యావసర సరుకుల కిట్‌లను అందజేశారు. సేట్రీన్, రెడ్స్ స0స్థ తరుపున పండ్ల మొక్కలు తీసుకొన్న 98 మంది రైతులకు మొక్కలు కత్తిరించే కట్టర్‌లను ద్రవజీవామృతం తయారు చేసుకోవడానికి 200 లీటర్ల డ్రమ్ములను ఉచితంగా పంపిణీ చేశారు. వివిధ రంగాల్లో రాణించిన 20 మంది మహిళలను కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు ఘనంగా సన్మానించారు. రైతులు, రెడ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్టం సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి

**విశాలాంధ్ర-అనంతపురం :** ఉపాధి హామీ చట్టంలో పనిచేసే సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి శశిభూషణ కుమార్ కు మంగళవారం వినతిపత్రం అందజేసినట్లు ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పెండింగ్‌లో ఉన్న గత 10 వారాల ఉపాధి కూలీల 50 కోట్లు బిల్లులను వెంటనే మంజూరు చేయాలన్నారు. అనంతపురం జిల్లాలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలు పనిచేసే చోట నీడ సౌకర్యం కల్పించి మజ్జిగ ప్యాకెట్లు , ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి హామీ పథకంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఇప్పటికి గ్రామాల వదలి వలస వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి పనులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికి 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు వేతనం రూ.700లు ఇవ్వాలన్నారు. శింగన మల మండలంలో టీఏగా పనిచేస్తున్న నారా యణ స్వామి వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.

## విద్యుత్ మీటర్లు తొలగించకుండా చర్యలు తీసుకోండి..

**విశాలాంధ్ర, గుంతకల్ :** విద్యుత్ మీటర్లు తొలగించరాదని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి,సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గుంతకల్ పట్టణ చివరి ప్రాంతంలో కూలీ, నాలి పని చేసుకుని జీవించే ప్రజలు మూడు నెలలు లోపల విద్యుత్ ఛార్జీలు చెల్లించకపోతే లైన్ మాన్లు డిపాజిట్లు చెల్లించిన విద్యుత్ మీటర్లని తీసుకొని వెళుతున్నారని.. విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నాను అని చెప్పినా. పాత మీటర్లు ఇవ్వను కొత్త మీటర్లకు రూ.5 వేల వరకు డిపాజిట్లు చెల్లించాలని హుకుం జారీ చేస్తున్నారన్నారు. ఇదే విషయమే పక్కనే ఉన్న గుత్తి ట్రాన్స్‌కో అధికారులను అడిగితే మీటర్లు తొలగించడం లేద అని చెప్తున్నారు. అదేవిధంగా ఈ గుంటకల్ లో ట్రాన్స కో 1 ని అడగగా విద్యుత్ ఛార్జీలు చెల్లించిన తరువాత వారి మీటర్ల వాళ్ళకి వెనక్కి ఇస్తున్నాము అని చెప్తున్నారు.ట్రాన్స కో డి2 దానికి భిన్నంగా కొత్త మీటర్లకు అప్లై చేసుకోవాల్సిందే అని సిపిఐ నాయకులు ఫోన్లో సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. డోన్ ముక్కుల ప్రాంతంలో 8 నెలలుగా కట్టని విద్యుత్ ఛార్జీలు కట్టని(హెచ్ ఎస్సీ నెంబర్ 590 41 11) వెయ్యి బిల్లు ఉంది.బిల్లు చెల్లిస్తుంటే కొత్త మీటర్ కి అప్లై చేసుకుని రసీదు తీసుకుని రాపొండి మీతో అప్పుడు విద్యుత్ చార్జీలు చెల్లించుకుంటామని విద్యుత్ అధికారులు చెప్తున్నారని పేర్కొన్నారు. భాగ్యనగర్ కాలనీ ఇన్చార్జ్ నూర్ భాషా ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్దం భాష పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికడదాం.. జడ్జి శ్వేత..

**విశాలాంధ్ర -గుత్తి :** మండల న్యాయ సేవా సమితి ఆరవ అదనపు జిల్లా జడ్జి శ్రీహరి ఆదేశాల మేరకు గుత్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్వేత ఆధ్వర్యంలో బుధవారం బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం 2012 పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు గుత్తి కేజీబీవీ లో స్పెషలాఫీసర్ రుద్రాక్షి అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మై స్టేట్ బి శ్వేతా మాట్లాడుతూ బాల్యవివాహాల అరికట్టటకు ప్రతి ఒక్కరి కృషి చేయాలని గ్రామీణ స్థాయిలో బాల్యవివాహాలు ఎక్కువగా నమోదవుతున్నాయని.. తల్లిదండ్రులకు నమ్మకాన్ని నిలబెట్టేలా మీ చదువు ఉండాలని అపరిచిత వ్యక్తులకు మాటలకు నమ్మి మోసపోరాదని తెలిపారు. బాలికలు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని బాల్య వివాహం వల్ల మాతృ మరణాలు మరణాలు అధికమవుతాయని ఏదైనా అలాంటి బాల్య విహాలన్ని దృష్టికి వచ్చినట్లయితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా పోలీసుల 100కు తెలపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ గంగాధర్, సోషల్ వర్కర్ బాలాజీ, టైపిస్టు సాదిక్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8న ఉద్యాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**విశాలాంధ్ర-అనంతపురం :** ఏప్రిల్ 8 అనంతలో ఉధ్యాన రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కాటమయ్యజిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైతు సంఘం అధ్యక్షులు చెన్నప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రైతు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్,సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కాటమయ్య,జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలు 2025 ఏప్రియల్ 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ మహాసభల గౌరవార్థం ఏప్రియల్ 8న అనంతపురంలో ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ ప్రకటించిందన్నారు. వెనుకబడిన, కరువు పీడత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి, అరటి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉన్నది. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువయ్యాన్నారు. పండించిన పంటలకు మద్దతు ధరలు లేదన్నారు. 90శాతం వరకు సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్నా కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికీ 800 అడుగుల వరకు ఉచితంగా బోర్లు వెయ్యాలి. ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాలకు అనుబంధంగా కోల్డ్ స్టోరేజ్ల నిర్మాణం జరగాలి. ఉద్యాన పంటలు వేసుకునేందుకు వీలుగా భూసార పరీక్షలు మరియు బోరుబావి ఉన్న రైతులకు నీటిసార పరీక్షలు నిర్వహించి ఉచిత పత్రాలు అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు అన్ని జిల్లాలనుండి రైతులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, నారాయణస్వామి, బండి రామకృష్ణ, వెంకట్రాముడు, నరసింహులు, చలపతి, వెంకటరాముడు, సనప రామకృష్ణ, టి.రామాంజనేయులు, రాము, అంజి తదితరులు పాల్గొన్నారు.

## తరిమెల బైపాస్ కాలువ పనులకు నిధులు కేటాయించాలి

- చివరి ఆయకట్టు వరకు నిరందించాలి
- సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి పాల్యం నారాయణస్వామి

**విశాలాంధ్ర-శింగనమల :** మండల పరిధిలోని తరిమెల బైపాస్ కాలువ పనులకు నిధులు కేటాయించి చివరి ఆయకట్టుకు నీరందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామ సిపిఐ శాఖ జనరల్ బాడీ సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శాఖా మహాసభకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులైన తుంగభద్ర, హంద్రీనీవా ప్రాజెక్టులకు నిధులు లేక కాలువల పునరుద్ధరణ జరగక కాలువలలో కంప చెట్లు పిచ్చి మొక్కలతో నిండి నికర జలాలు కూడా సరిగా అందడం లేదని, అందుకోసం ప్రాజెక్టుల క్రిందఉన్న కాలువలు పునరుద్ధరణ కోసం నిధులు కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. వచ్చే ఖరీఫ్ కాలానికి కాలువలు క్లీనింగ్ పూర్తిచేస్తే చివరి ఆయకట్టు వరకు పంటలు పండించుకోవడానినికి అవకాశం ఉంటుంది, మరియు తరిమెల బైపాస్ కాలువ చాలా అధ్వానంగా ఉందని, కాలువ పూర్తి చేస్తే తరిమెల కల్లుమడి గ్రామాలతో పాటు దాదాపుగా 30 గ్రామాల్లో త్రాగునీరుకు, సాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరు బావుల్లో ఊట జలాలు పుష్కలంగా ఉంటాయన్నారు. బైపాస్ కాలువ గతంలోని నిధులు ఉన్న పాలకుల శాపం వలన నిధులు వినియోగించలేదు, ఇప్పటికైనా కాలువను పూర్తిచేయాలని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పరిస్థితి వర్షాకాలం లోనూ పంటల పండక అప్పుల పాలైనారని, రబీలో కూడా సాగునీరు అందక విద్యుత్ కోతలతో పంటలు నష్టపోతున్నారని, పంటలకు మద్దతు ధర ఇవ్వాలని, జిల్లాలో డ్రైలాండ్ హార్టికల్చర్‌లో విరివిగా రైతులకు మంచి మొక్కలు అందించి సరైన టైంలో బిల్లులు కూడా అందించాలని, డిమాండ్ చేశారు, సీపీఐ నూతనగ్రామ కమిటీ శాఖా కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి సహాయ కార్యదర్శి-రాజశేఖర్, దొడ్డెన్న తొమ్మిది మంది కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మధుయాదవ్, చేనేత మధు, చికెన్ బాషా, వేంకటేశ్వరరెడ్డి, మసూద్ వలి,బాషా, రామాంజి, దుబ్బన్న, శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, పార్వతమ్మ, అల్లాబి, ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ సుధాకర్ యాదవ్‌కు ప్రకాశ్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

యాదవ సంఘం నాయకుల డిమాండ్...

**విశాలాంధ్ర, గుత్తి +** బీసీ సామాజిక వర్గానికి చెందిన రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్‌పై రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను గుత్తి యాదవ సంఘం నాయకులు ఖండించారు.బుధవారం గుత్తి ఆర్ అండ్ బి అతిథిగృహం లో యాదవ సంఘం నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. యాదవ సంఘం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి వెంటనే రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ మోదే శ్రీనివాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, లక్ష్మి నారాయణ,సాయి ప్రతాప్ యాదవ్, సురేఓబుళరాజు,రాకేష్ యాదవ్, తిమ్మాపురం శీన యాదవ్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు

## విశాలాంధ్ర విలేఖరిపై బెదిరింపులకు పాల్పడుతున్న టీడీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలి

**విశాలాంధ్ర-గార్లదిన్నె :** మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన చాకలి కాశి విశ్వనాథ విశాలాంధ్ర విలేఖరిగా సేవలందిస్తున్నారు ఇతను గత కొద్ది రోజులు కిందట స్థానికంగా ఉన్న కొంతమంది గ్రావెల్ అక్రమంగా తొలుతున్నారని వీఆర్ఓకి తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇళ్ళ నిర్మాణం గురించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజని సమాచారం కోసం అడగక వీళ్ళు వారిపై అధికారులకు సమాచారం ఇవ్వకుండా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చారు. వారు విలేఖరి తండ్రికి బెదిరింపు ఫోన్ కాల్స్ చెయ్యడం జరిగింది. ఈ విషయంపై బుధవారం ఎంఆర్‌ఓకి తెలుగుదేశం పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న పంచాయితీ అధికారులు వీఆర్ఓ మల్లీశ్వరి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజాపైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు. అలాగే బెదిరించిన నాయకుడిపైన ఎస్ఐకి అర్జీ ఇచ్చి కేసు ఫైల్ చేయాలని కోరారు. చర్యలు తీసుకోలేని లేని పక్షాన సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అని ఎంఆర్‌ఓ కార్యాలయాల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ కార్యమంలో మండల సహాయ కార్యదర్శి అంజినమ్మ, సీపీఐ సీనియర్ నాయకులు కణంపల్లిల్ల, జగన్నాథ, విశాలాంధ్ర విలేఖరి కాశి విశ్వనాథ, శివమ్మ, శిన, నాయకులు పాల్గొన్నారు.

## బోధనేతర ఉద్యోగులకు పదోన్నతులు

**విశాలాంధ్ర-జెఎన్టియుఏ:** జవహార్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురం) ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న పలువురు బోధ నేతర ఉద్యోగులకు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి పదోన్నత ఉత్తర్వులు జారిచేశారు. పదోన్నతి పొందిన వారు. బి.ఎస్. కృష్ణ కుమార్, పిట్టర్-కం వెల్డర్ నుంచి మేస్త్రిగా , పి.హర్ష వర్ధన్ రెడ్డి రికార్డ్ అసిస్టెంట్ నుంచి జూనియర్ అసిస్టెంట్, సి.పవన్ కుమార్ క్లీనర్ నుంచి స్టీవార్డ్‌గా, ఎస్. మారెన్న ఆఫీస్ సభార్డినేట్ (అటెండర్) నుంచి రికార్డ్ అసిస్టెంట్, ఎస్. నరశిం హుడు ఆఫీస్ సభార్డినేట్ (అటెం డర్) నుంచి బ్లాక్ స్మిత్ ఎం.గోపి క్లీనర్ నుంచి అసిస్టెంట్ కుక్‌గా పదోన్నతి పొందారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభ..

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** అనంతపురం జిల్లా అసోషియేషన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా పులివెందులో ఈనెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-16 కబడ్డీ పోటీల్లో బొమ్మనహాళ్ మండలంలలోని గోనేహాళ్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి కె.వరుణ్కుమార్ ప్రతిభ కనబర్చిన్నట్లు పాఠశాల హెచ్ఎం కాశీదానరాజు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కబడ్డీ పోటీల్లో పాల్గొని జిల్లా తరపున ఆడి మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థి వరుణ్కుమార్కు ప్రశంసా పత్రాన్ని అందజేసి ఘనంగా పాఠశాల సిబ్బంది సత్కరించారు. ఎస్ఎంసీ చైర్మన్ రాజశేఖర్ కబడ్డీ కిట్టును బహుమతిగా అందజేశారు. సర్పంచ్ శ్వేత శ్రీకాంత్ రెడ్డి, గ్రామస్థులు మోహన్రెడ్డి, ప్రకాష్రెడ్డి, సురేష్, గణేష్, ఉపాధ్యాయులు వెంకటేశు, రవి, లక్ష్మీ, ఉషారాణీలు అభినందించారు.

## ఓవర్ లోడ్‌తో వెళితే కఠిన చర్యలు

రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ

**విశాలాంధ్ర-కనేకల్ :** సీఐ వెంకటరమణ ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు.ఆటో వాహనాలకు తగ్గట్టుగా లోడును వేసుకోవాలని అలా కాకుండా అధిక లోడు వేసుకుంటే వారిపై కఠిన చర్యలు చేపడతామని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆటో డ్రైవర్లకు సూచించారు.స్థానిక మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బుధవారం రోజున ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండేలా త్వరలోనే లైసెన్స్ మేలా ను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్యాసింజర్లను కూడా తమ వాహనాలకు తగ్గట్టుగా పరిమితికి తగ్గట్టుగా ఎక్కించుకోవాలన్నారు. అలాకాకుండా ఆటోలలో అధికంగా జనాభాను ఎక్కించుకొని వెళ్లి యాక్సిడెంట్లకు గురి అవుతున్నారు. ఆటోలో కూడా అతివేగం వెళ్లకుండా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు సురక్షితముగా చేర్చే బాధ్యత ప్రతిఒక్కరి పైన ఉందన్నారు. ఆటో డ్రైవర్ల అంటేనే బాధ్యతగా నమ్మకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ ఎస్సై నాగమధు, ఏఎస్ఐలు శంకర్‌రెడ్డి ఈశ్వరయ్య సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## లైసెన్సు లేకుండా ఆటోలు నడపరాదు..

**విశాలాంధ్ర-తాడిపత్రి:** ఆటో డ్రైవర్లు పోలీసులు సూచించే నియమ నిబంధనలు తప్పక పాటించాలని రూరల్ శివగంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్స్ లేకుండా ఆటోలను నడపకూడదని, పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని, ఆటోలలో డ్రైవర్ ప్రక్కన ప్యాసింజర్లను కూర్చోపెట్టుకోరాదని, డ్రైవర్ పక్కన అదనంగా సీట్లను, కడ్డీలను, ఎలక్ట్రానిక్ ఫిట్టింగ్స్, స్పీకర్లను ఏర్పాటు చేసుకోకూడదని చెప్పారు. హద్దు మీరితే అటో ఫోటో తీసి తాడిపత్రి రూరల్ సిఐ ఫోన్ నెంబరు 9440796863 కి, తాడిపత్రి రూరల్ ఎస్సై ఫోన్ నెంబరు 9346917081కి పంపాలని తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మామిడి తోట దగ్ధం



**విశాలాంధ్ర-నార్పల :** మండల కేంద్రంలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మామిడి తోట మొత్తం దగ్ధమైంది. బాధితుడు పున్నపు లక్ష్మి నారాయణ తెలిపిన వివరాలు.. లక్ష్మి నారాయణ పది ఎకరాల్లో దాదాపు 4 ఎకరాలు తనకున్న మామిడి, చెట్లను పెంచుతున్నాడు. బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్కుల్ వల్ల మామిడి చెట్లు కాలిపోయాయి. పంట కోసే సమయంలో ఇలా జరిగి దాదాపు లక్షల రూపాయల పైన నష్టం వాటిల్లింది ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని కోరారు.

## నేడు ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం

**విశాలాంధ్ర-కదిరి టౌన్ :** నవ నరసింహుని క్షేత్రాల్లో కెల్ల భక్త ప్రహ్లాద సమేతంగా స్వయంభూగా వేలశియున్న ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మరథోత్సవము గురువారం అత్యంత వైభవంగా జరనుంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ, రెవిన్యూ, ఆర్టీసీ, విద్యుత్, పోలీసు తథితర శాఖల అధికారులు ఈ కార్యక్రమ నిర్వహణ కోసం అన్ని రకాల చర్యలు చేపట్టారు. ముఖ్యంగా పట్టణంలోకి వచ్చే లక్షలాది భక్తాదులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేదుకు పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మంచి నీళ్ళు, ఆహారం అందించడానికి దాతలు అనేక మంది ముందుకు వచ్చి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు వంద మంది పట్టణ పుర వీధుల్లో ప్రత్యేక అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దూర ప్రాంతాలకు చెందిన వారి కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారు. తిరు వీధులలో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. సకల సౌకర్యాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆలయ, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే లక్షల మంది భక్తాదులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసంత వల్లబున్ని దర్శించుకొనున్నారు. అత్యంత వైభవంగా జరిగే ఖాద్రీ రథోత్సవందేశములో వున్న ప్రధాన ప్రధాన రథలల్లో మూడవ అతి పెద్ద బ్రహ్మరథం (తేరు)గా ప్రశిద్ధికెక్కినది. ఖాద్రీ నృసింహుని రథోత్సవముకు చాలా ప్రాముఖ్యత ఉంది. బ్రహ్మరథోత్సవము లక్షలాది మంది భక్తకొటి జనుల గోవింద నామస్మరములతొ క్రిక్కిరిసిన భక్తజనుల మద్య అత్యంత వైభవముగా స్వామి వారి బ్రహ్మ రథోత్సవం జరగనుంది. బ్రహ్మరథోత్సవ తిలకించడానికి వచ్చే లక్షలాది మంది భక్తుల స్వామి వారి బ్రహ్మ రథము పైకి భక్తి భావంతో ధవనం, మిరయాలు చల్లి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటారు.

### తేరు ప్రాముఖ్యత

కదిరి తేరు రోజున లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివస్తారు. ఈ రథం సుమారు 540 టన్నుల బరువు 37.5 అడుగుల ఎత్తు ఉంటుంది రథంలోని పీఠం వెడల్పు 16 అడుగులు ఉంటుంది.. ఈ బ్రహ్మ రథం రథంపై సుమారు 256 శిల్ప కళాకృతులు అందంగా తీర్చిదిద్దారు. దేశములో వున్న బ్రహ్మరథముల కైల మూడవ అతి పెద్ద తేరు. మొదటిది తంజావూరు జిల్లాలోని తరువరూర్ త్యాగశ్వర్‌స్వామి ఆలయనిదిగా, రెండవది అండాళ్ అమ్మవారు శ్రీవల్లి పుత్తురూ ఈ రెండు తమిళనాడులో కలవు. మూడవ అతి పెద్దదైన ఈ కదిరి నరసింహుని రథం కావడము మన అందరికీ గర్వకారణం. "ఓం శ్రీఖాద్రి పుర నివాస" అని భక్తుల కీర్తనాలతో, స్మరణతో, భక్తులు ఆరాధన చేసుకొని, ఖాద్రి క్షేత్రం పునీతంకానుంది.

## తహసీల్దార్లు, సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలి..

### రీ సర్వేపై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలి : కలెక్టర్ చేతన్

**విశాలాంధ్ర,పుట్టపర్తి:-** తహసీల్దార్ల,మండల సర్వేయర్లకు, బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోనే పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే, పి జి ఆర్ ఎస్, పలు రెవెన్యూ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లతో జిల్లాలోని తహసీల్దార్లతో , జిల్లాలోని ఆర్ ఎస్‌డి టిలు, మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్లతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల తాహసిల్దార్ ఇంటి నివేశ స్థలం సర్టిఫికెట్ మాన్యువల్ గా ఇవ్వకూడదన్నారు . ఎమ్మార్వో డిజిటల్‌కి దిగువ సిబ్బందికి ఇవ్వకూడదన్నారు .ఎమ్మార్వో దగ్గరే డిజిటల్‌కి ఉంచుకోవాలన్నారు . ఎమ్మార్వోలకి ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆర్డీవోలకు తెలియజేయాలని ,ఆర్డీవోలకు ఎలాంటి సమస్య వచ్చిన, డిఆర్ఓని, జాయింట్ కలెక్టర్ ను గానీ సంప్రదించి సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. ఎమ్మార్వోలు అందరూ స్థానిక ప్రధాన మండల కేంద్రంలోని నివాసం ఉండాలని,రీ సర్వే కార్యక్రమం సక్రమంగా జరిగితే భూ సమస్యలు తగ్గుతాయన్నారు. భూ యజమానికి ముందుగా రీ సర్వే గురించి తెలియజేయాలని ఆదేశించారు. సర్వేలో తప్పులు లేకుండా పూర్తి చేయాలని కోరారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలి : సిపిఐ ధర్నా..

**విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు :** మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక చెరువు మరవ మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం ఎంపీడీఓ కార్యా లయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ... 20 రోజులుగా మరువ వీధిలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. నీటి సమస్యను పరిష్కరించడం లో పాలకులు, అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని విమర్శలు చేశారు. గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు ఇప్పటికైనా నీటి సమస్య తలేత్తకుండా చూడాలని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చలపతి, సిపిఐ నాయకులు, రత్నబాయి, దేవేంద్ర, నారాయణ, జయమ్మ, పద్మావతి, మరువ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి విద్యుత్ శాఖ విరాళం..

**విశాలాంధ్ర-లేపాక్షి :** లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దుర్గా దేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి లేపాక్షి మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశులు వారి సిబ్బంది .. రూ.20 వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. వేగంగా ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. వారికి వారి సిబ్బందికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చోళ సముద్రం జడ్పీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ పాఠశాల ఉపాధ్యాయులు నిర్మాణానికి 10000 విరాళం అందజేశారు.

## రథోత్సవం సందర్భంగా పటిష్ట బందోబస్తు

**విశాలాంధ్ర, కదిరి** పట్టణంలో వెలసిన శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించనున్న రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ వి.రత్న ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సుమారు 700 మంది పోలీస్ సిబ్బంది ఇందులో ఆరుగురు డీఎస్పీలు, 20 సీఐ లు, 40 ఎస్ ఐ లు, 500 మంది సివిల్ పోలీస్ సిబ్బంది,100 మంది స్పెషల్ పార్టీ, ఆర్మీ రిజర్వ్‌డ్ పార్టీ,90 మంది ఏపిఎస్‌పి పార్టీలతో పాటు ప్రత్యేక క్రైమ్ పార్టీ 60 మంది మఫ్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు తావు లేకుండా డ్రోన్ అత్యాధునిక సీసీ కెమరాల ఏర్పాటు చేశారు. రెవిన్యూ,మున్సిపాలిటీ,ఎలక్ట్రికల్ శాఖలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

## అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై

**విశాలాంధ్ర-ఒడిసి రూరల్ :** డబరువారి పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుం టున్న విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమాన్ని బుధవారం ఎస్సై మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నాగరాజు సొంత ఖర్చులతో ఉదయం పూట విద్యార్థులకు అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత విద్యావంతులు కావాలని సూచించారు, అనంతరం ఉపాధ్యాయుడు నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం రోజు 12 గంటలకు విద్యార్థులకు పెట్టడం జరుగుతుందని ఉదయం పూట విద్యార్థులు ఏమి తినకుండా పాఠశాలకు రావడాన్ని గుర్తించాలని.. అందుకే ఉదయం పూట విద్యార్థులందరికీ అల్పాహారం బుధవారం నుంచి విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చేదాకా సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు చంద్రమౌళి రాజు, విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మన్నెమ్మ, కానిస్టేబుల్ లోకేష్, గ్రామస్తులు మహేష్,చంద్రశేఖర్, రామాంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను దూషించిన వ్యక్తి పై కేసు నమోదు చేయాలి

**విశాలాంధ్ర-అమడగూరు:** స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి మంజునాథ రెడ్డి అనే వ్యక్తి మద్యం సేవించి, బుల్లెట్ వాహనంపై హల్చల్ చేస్తూ, సైకోల ప్రవర్తించాడు. ఆంధ్ర నుండి కర్ణాటకకు గ్రామ రహదారి గుండా గ్రానైట్ లారీలు ప్రతిరోజు వెళుతున్న ఏ ఒక్క విలేకరి వార్తలు రాయలేదని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, దుర్భాషలాడి, విశాలాంధ్ర విలేఖరి లక్ష్మీపతిని కులం పేరుతో దూషించి, దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సిపిఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు తాసిల్దార్ రామనాథరెడ్డికి, ఏఎస్ఐ. వెంకట రామునికి ఫిర్యాదు చేశారు.

## జిల్లా వైద్య అధికారి ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర రొద్దం :** సత్యసాయి జిల్లా వైద్యాధికారి రోజా బేగం బుధవారం స్థానిక ప్రాథమిక వైద్యశాల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె సందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించారు. గదిని లేబర్ గది ల్యాబ్ ఫార్మసీ ఐఎల్ ఆర్‌డీ ఫ్రిడ్జ్ తదితర గదులను పరిశీలించారు. కాన్పులు రిజిస్టర్ జాతీయ కార్యక్రమాలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల వచ్చిన రోగులతో వడదెబ్బ గురించి అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలని సూచించారు. ఆగిపోయిన నిర్మాణ భవనలను పరిశీలించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమశేఖర్ డాక్టర్ భాగ్యలక్ష్మి సూపర్వైజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొరాలపల్లిలో సిమెంట్ రోడ్డుకు నివేదిక

**విశాలాంధ్ర, తనకల్లు :** మండల పరిధిలోని మొరాలపల్లిలో నూరు మీటర్ల సిమెంట్ రోడ్డు అవసరమని గుర్తించామని ఎంపీడీవో పూల రెడ్డప్ప తెలిపారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మండల పర్యటన చేపట్టినప్పుడు మొరాలపల్లి గ్రామస్తులు సిమెంట్ రోడ్డు అవసరమని ఆయన దృష్టికి తీసుకుపోగా దీనిపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆదేశానుసారం గ్రామానికి వెళ్లిన ఎంపీడీవో 100 మీటర్ల సిమెంట్ రోడ్డు అవసరమని గుర్తించారు నివేదికను తయారుచేసి పై అధికారులకు పంపుతున్నట్టు తెలిపారు. గ్రామంలో సిమెంట్ రోడ్డును చేపడుతున్నందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్లంబర్ కార్మికులతో 24న ఆందోళన..

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు

**విశాలాంధ్ర-ధర్మవరం :** ప్లంబర్ కార్మికులతో ఈనెల 24వ తేదీన పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎన్జీవో హోంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 650-2 సర్వే నంబర్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని, దాదాపు వారం రోజులవుతున్న .. ఇంతవరకు ఆ విషయంపైన క్లారిటీ ఇవ్వలేదని, ఇది ఇలాగే కొనసాగితే 24వ తేదీన సోమవారం నాడు ప్లంబర్ కార్మికులను కలుపుకొని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని అధికారులకు హెచ్చరించారు.. ప్లంబర్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పోరాటం సలుపుతామనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ,చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారా యణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవిందరాజు, కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజ్, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌పై ధర్మవరం మున్సిపల్ అధికారుల దాడులు

### 230 కేజీల ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు స్వాధీనం

**విశాలాంధ్ర -ధర్మవరం :** పట్టణంలో కొన్ని రోజులుగా మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్లు గ్రాడు లపై దాడులను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని శివరాం నగర్ నందు గల గోడౌన్లో 230 కేజీలు ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులు స్వాధీనం చేసుకొని, జరిమానాను విధించారు. స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ ను మొత్తం ట్రాక్టర్ తో కంపోస్టుకు తరలించి గుద్దలో పూడ్చివేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ప్లాస్టిక్ వాడటం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా దెబ్బతింటాయని, రాబోయే తరాలకు తీవ్రమైన నష్టం కూడా కలుగుతుందని తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు ప్లాస్టిక్‌ను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. స్వతహాగా ప్లాస్టిక్ ను నియంత్రించి ప్లాస్టిక్ రహిత ధర్మవరం పట్టణంగా సహకరించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. శానిటరీ సెక్షన్ ప్లాస్టిక్ నియంత్రణలో విశేష కృషి చేయడం పట్ల కూడా వారు శానిటరీ అధికారులను సిబ్బందిని అభినందించారు.

## ఉపాధి కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించండి..

### ఎంపీడీవోకు సిపిఐ కార్యదర్శి శివప్ప వినతి

**విశాలాంధ్ర -లేపాక్షి :** మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీలకు గత 12 వారాలుగా బిల్లు అందలేదని వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం ఎంపీడీవో నరసింహమూర్తికి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ మూడు నెలల కాలం ఉపాధి కూలీలకు బిల్లులందకపోతే వారు ఏం తినాలి ఎలా బతకాలని ప్రశ్నించారు. కనీసం మండే ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు నీడ మజ్జిగ మంచినీళ్లు సదుపాయాలు కల్పించాలన్నారు. అంతే కాకుండా ఎన్నో రోజుల నుండి ఉపాధి కూలీలకు అందాల్సిన పనిముట్లు అందలేదన్నారు. ఈ విషయంపై ప్రత్యేక వెంటనే బిల్లులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో జిల్లా సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిపే వెంటనే జిల్లాలో మంజూరు అయ్యేవిధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకుడు నారాయణరెడ్డి సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ ఎంతో మందికి ఉపాధి అవకాశాలు

**విశాలాంధ్ర-పెనుకొండ :** పెనుకొండ సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ నందు దాదాపుగా ప్రత్యక్షంగా 300 మంది పరోక్షంగా ఒక 200 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఈ ఫ్యాక్టరీ నందు పాత రబ్బర్లను సేకరించి రీసైక్లింగ్ చేసి మళ్లీ మార్కెట్ చేస్తూ ఉంటారు ఈ యొక్క రబ్బర్ ఫ్యాక్టరీలో జరిగే ఉత్పత్తులు కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాలకు వెళుతూ ఉంటాయి ఈ సంస్థ నిర్మించి దాదాపుగా 30 సంవత్సరాలు పైబడి ఉంది కాలానుగుణంగా వారి యొక్క ఉత్పత్తులను మార్కెట్ చేసుకోవడానికి నాణ్యతగా వస్తువులను తయారు చేసి మార్కెట్ చేస్తూ ఉంటారు

వీటివలన సోమందేపల్లి పరిసర ప్రాంతాలలో చాలామందికి ఉపాధి అవకాశాలు కలుగుతుండడంతో వారికి జీవనాపాది కలుగుతుంది ఈ ఫ్యాక్టరీకి ప్రభుత్వం నుంచి ఉండవలసిన పొల్యూషన్ సర్టిఫికెట్ ఇతర అన్ని అనుమతులతో లావాదేవీలు జరుపుతున్నామని సంస్థ డైరెక్టర్ రాజామణి తెలిపారు,

ఈ ఫ్యాక్టరీ నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన తెలిపారు.

## బిజెపి పాలన నుంచి దేశాన్ని కాపాడుకుందాం

**విశాలాంధ్ర-ధర్మవరం::** బిజెపి పాల నుంచి దేశాన్ని కాపాడుకోవాలని ఆర్ఎస్‌పి పార్టీ ధర్మవరం నియోజకవర్గ కన్వీనర్ దాసరి నరసింహులు పిలుపునిచ్చారు. బుధవారం ఆర్ఎస్‌పి 85 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ధర్మవరం నగరంలోని శారద నగర్ బేధా బుడగ జంగం కాలనీలో రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం రెవలేషనరి సోషలిస్ట్ పార్టీ ధర్మవరం మండల మండల కన్వీనర్ దాసరి నరసింహులు , ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాద పార్టీలు దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతేసేవిధంగా ప్రజల మధ్య చిచ్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో దేశంలో మతసమారస్యాన్ని, సమగ్రతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వం తెచ్చిన పురసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వినయ్ కుమార్ ఈబుధి కుల్లాయప్ప, ఆర్ఎస్పి పార్టీ నాయకులు రాందాస్, చంద్ర, బయన్న, పిఎస్‌యు నాయకులు భార్గవ్ పాల్గొన్నారు.

## సౌచాలయాలు లేక తీవ్ర ఇబ్బందులు

**విశాలాంధ్ర -గుడిబండ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సౌచాలయాలు నిర్మించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం వందలాదిమంది వస్తూ వెళుతుంటారు. బుధవారం,శుక్రవారం జరిగే సంతకు కొన్ని వేలమంది వ్యాపారం నిమిత్తం వస్తుంటారు. వారు కనీసం సౌచాలయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఆర్టీసీ సంస్థ నిర్మించిన సౌచాలయా నిరుపయోగంగా మారడంతో మహిళలకు అందుబాటులో లేకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతం. మండల కేంద్రంలో పశువుల సంత కూరగాయల సంత రూపంలో లక్షల్లో ఆదాయం వస్తున్న ప్రజలకు కనీస అవసరాలు కల్పించడంలో మండల ఉన్నత అధికారులు అధికారులు తీవ్రంగా విఫలం అవుతున్నట్లు మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలాధికారి,విస్తరణాధికారి,పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని సౌచాలయాలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భూతప్పల కాలి స్పర్శ కోసం పోటెత్తిన భక్తులు

**విశాలాంధ్ర-రొళ్ల:-** మండల కేంద్రంలో వెలిసిన రొళ్ల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా బుధవారం భూతప్పల కాలి స్పర్శ కోసం భక్తులు పోటెత్తారు. ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు వేల సంఖ్యలో మంగళవారం సాయంత్రం ఆలయం వద్దకు చేరుకోవడంతో ఆలయ పరిసరాలు కిక్కిరి సాయి దీర్ఘకాలిక రోగాలు నయం కావాలని సంతాన భాగ్యం కలగాలని ఇతర సమస్యలతో ఉన్నవారు బుధవారం వేకువజామునే చన్నీటి స్నానమాచరించి భూతప్పల కాలి స్పర్శ కోసం వారు వచ్చే దారిలో బోర్లు పడుకున్నారు. తోలుత మారుతి కాలనీ సమీపంలోని ముత్తరాయ స్వామి దేవాలయంలో భూతప్పలు ప్రత్యేక పూజలు చేసుకుని మేళ తాళాలతో పాదాల బండ వద్ద నుంచి నృత్యం చేస్తూ బోర్ల పడుకున్న వారిపై పాదాల మోపుతూ ముందుకు సాగారు. భూతప్పలు ప్రధాన ఆలయం ప్రాంగణం చేరుకొని ప్రదక్షిణలు చేశారు అనంతరం లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు చేయించుకొని సమీపాన ఆంజనేయస్వామి వద్ద పూజలు అందుకున్నారు. సాయంత్రం 5 గంటలకు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి భూతప్పలు చేరుకొని ప్రదక్షిణలు చేశారు. తర్వాత లక్ష్మి నరసింహస్వామి ఆలయ సమీపాన వెలసిన భూతప్ప దేవాలయం వద్ద పట్టం కూర్చోబెట్టారు.

## చలివేంద్రం ప్రజల దాహార్తిని తీరుస్తాయి

**విశాలాంధ్ర-ధర్మవరం :** చలివేంద్రాలు ప్రజల దాహార్తి తీరుస్తాయి అని ఎన్‌డిఏ కార్యాలయ, నియోజకవర్గ, మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. బుధవారం పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల వద్ద వేసవి వేడిమి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ధర్మవరం బిజెపికి చెందిన ఈడిగ గౌడ సంఘం నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని హరీష్‌బాబు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రయత్నం చేపట్టిన ఓం ప్రకాష్ గౌడ్, మంజునాథ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్, ముత్యాలు గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, డోలా రాజారెడ్డి, శ్యామరావు, శంకర చంద్రా, నబీ రసూల్,జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, అంగజాల రాజు, వీరనారప్ప, ఆనంద్ పాల్గొన్నారు.

## బీజేపీలో పలువురి చేరికలు

**విశాలాంధ్ర-ధర్మవరం:** మండల పరిధిలోని ఏలుకుంట్ల పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ తిరువీధుల లక్ష్మీనారాయణ , మాజీ ఎంపీటీసీ బాలప్ప ,వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్, బాబురూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని, ఈ అభివృద్ధిని చూస్తూ, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ బాలప్ప , వారి అనుచర వర్గంతో కలసి బీజేపీలో చేరారు అని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, ,శ్యాం రావు, డోలా రాజారెడ్డి, ఏకిల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, నబిరసూల్, రాజశేఖరరెడ్డి, నారప్ప, రాధమ్మ, మహాలక్ష్మి పాల్గొన్నారు.

## సునీత విలియమ్స్ సేవలు అనన్యమైనవని

**విశాలాంధ్ర-ధర్మవరం :** సాంకేతిక వైఫల్యాలను జయిస్తూ అంతరిక్షం నుండి భూమికి దిగివచ్చిన భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ సేవలు అనన్యమైనవని ఆదర్శ సేవా సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నం సూర్య ప్రకాష్, కార్యదర్శి గుద్దుటి నాగార్జున, సభ్యులు నాగభూషణ, మారుతి, సూర్య ,నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదర్శ పార్కులో సునీత విలియమ్స్ భూమికి చేరడంలో వారి కృషికి అభినందన తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 నెలలుగా అంతరిక్షంలో ధైర్యంగా ఉంటూ తిరిగి భూమికి చేరడం గర్వకారణం అని తెలిపారు. మహిళ ఒంటరిగా అన్న వాటిని వదిలి సునీత విలియమ్స్‌ను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో, కుటుంబంలో ముందడుగు వేయాలని తెలిపారు. మనో నిబ్బరం, సాహసము, ధైర్యం ఉన్న సునీత విలియమ్స్ చేసిన దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు మరింత అభివృద్ధి పథములో నడవాలని తెలిపారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**విశాలాంధ్ర-ధర్మవరం:** ఈనెల 23వ తేదీ మండల పరిధిలోని ధర్మపురి గ్రామంలో గల మండల పరిషత్ యూపీ స్కూల్లో విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ వృద్ధుల దివ్యాంగుల త్రైమాసిక గ్రామీణ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుధవారం క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ చిందులూరు సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ సత్య నిర్ధారన్ మాట్లాడుతూ సంవత్సరంలో మార్చి, జూన్, సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో ఉచిత చికిత్స శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్లు ఎం. సాహిద్, డాక్టర్. మనోజ్ కుమార్, డాక్టర్ ఎం, నాగరాజు ఆచారి, డాక్టర్ రమ్యత బండి, ఎన్. వి. రాజు- బెంగళూరు వారు రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంవత్సరాలుగా వినూత్న రీతిలో "వృద్ధుల ప్రాధాన్యత వైద్య శిబిరాలను"ధర్మవరం ఎన్జీవోల సహకారంతో గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మూడు నెలలకు ఒకసారి ధర్మపురి గ్రామంలో వైద్య శిబిరములను నిర్వహించేందుకు యువర్స్ ఫౌండేషన్ రావడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల పెనుగొండలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెహర్ బాబా సెంటర్ అధ్యక్షురాలు సుజాతకు మహిళా శిరోమణి అవార్డు రావడం పట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, పాఠశాలలో సుజాతను గౌరవంగా సత్కరించారు. తదుపరి పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, బుక్స్, పెన్నులు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగేంద్ర, మెహర్ బాబా సెంటర్ అధ్యక్షురాలు సుజాత, మెహర్ బాబా వృద్ధుల వైద్య శిబిరం నిర్వాహకులు కృష్ణమూర్తి, బీరే శ్రీరాములు పాల్గొన్నారు.

## త్వరలో ఆర్టీసీ ఖాళీ స్థలాలకు టెండర్లు

**విశాలాంధ్ర-ధర్మవరం :** ధర్మవరం ఆర్టీసీ డిపోలో ఖాళీ స్థలములకు టెండర్లను ఆసక్తిగల వ్యాపారస్తుల నుండి కోరుతున్నట్లు బుధవారం డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ప్రతి షాపులకు 5 సంవత్సరాల గడువుతో వ్యాపార నిర్వహణకు అనుమతి ఉందని తెలిపారు. ఆర్టీసీ బస్టాండులో ఐదు ఖాళీ స్థలములకు బేకరీ స్వీట్ షాప్, టీ, కాఫీ బిస్కెట్ షాప్, జిమ్ సెంటర్ లాంటి వ్యాపారాలను నడుపుకోవచ్చునని తెలిపారు. టెండర్ దరఖాస్తుకు రూ .10 వేల నుండి 20 వేలు, 26 వేలు, 32 వేలు, 1,01,000(ఆయా షాపులను బట్టి ధర) చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ఆసక్తి కలవారు 26వ తేదీ వరకు డిపో మేనేజర్ ధర్మవరం నందు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5లోపు రూ.885 లు చెల్లించి టెండర్ ఫారంను పొందవచ్చునని తెలిపారు. పూరించిన టెండర్ ఫారంను ఈనెల 27వ తేదీ గురువారం జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం పుట్టపర్తిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు టెండర్ బాక్స్ నందు వేయవలెనని తెలిపారు. ఇదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు తెరవబడునని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 20, మార్చి 2025

## 21న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా..

**విశాలాంధ్ర-ఉరవకొండ** : మండలంలోని చిన్న ముష్టూరు గ్రామ సమీపంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మరియు ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో ఈనెల 21వ తేది శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించబోయే ఈ జాబ్ మేళాలో క్రియేటివ్ ఇంజనీర్స్, హెూండా మోటార్స్ సైకిల్ స్కూటర్స్ ఇండియా లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొనబోతున్నాయని.. 10 నుంచి డిగ్రీ వరకు చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేసారు.

## పర్మినెంట్ డిజేబుల్ పెన్షన్‌పై విచారణ..

**విశాలాంధ్ర-తనకల్లు** : పర్మినెంట్ డిజేబుల్ పెన్షన్‌పై ఎంపీడీవో పూల రెడ్డప్ప బుధవారం విచారణ చేపట్టారు మండల పరిధిలోని కంసాని వారిపల్లి గ్రామానికి చెందిన ఎం నారాయణరెడ్డి పర్మినెంట్ డిజేబుల్ పెన్షన్ నెలకు రూ.15 వేలు పొందుతున్నారు.. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు కంసాని వారి పల్లికి వెళ్లి పెన్షన్‌పై విచారణ చేయగా 60 శాతం వికలత్వం పత్రాలు మాత్రమే ఉన్నాయని గుర్తించారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## చాబాలలో పశువైద్యశిబిరం

**విశాలాంధ్ర-ఉరవకొండ** : వజ్రకరూరు మండలం చాబాలా గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ.. పాడి పశువుల ఆరోగ్యం కోసం రైతులు గాలికుంటు, బ్రూ సెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని కోరారు. పశుసంవర్ధక శాఖ ఉరవకొండ ఉప సంచాలకులు జి.వెంకటేష్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వల్ల పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం, పాలు తాగే దూడలలో మరణాలు సంభవించడం జరుగుతుందన్నారు. వ్యాధి సోకిన పాడి పశువులలో తగ్గే పాల ఉత్పత్తి శాశ్వతంగా నివారించవచ్చునని, పని సామర్థ్యం తగ్గకుండా పూర్తిగా అరికట్టువచ్చని, దూడలలో మరణాలు తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. బ్లూసెలోసిస్ వ్యాధి వల్ల పశువులు గర్భస్రావాలు, మాయ పాలధార ఇతర జంతువులకు వ్యాపిస్తుంది. వ్యాధి పశువుల నుండి మనుషులకు సోకుతుంది. బ్రూ సెలిస్స్ వ్యాధికి చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గం అని తెలియజేశారు. టీకాలను నాలుగు నుంచి 8 నెలల వయసు గల పెయ్య దూడలకు తప్పనిసరిగా టీకా చేయించాలని సూచించారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాను 4నెలలు దాటిన ప్రతి పశువుకు టీకా చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర శర్మ, వెటర్నరీ అసిస్టెంట్లు మస్తాన్, నాగరాజు, వెంకటేష్, గ్రామ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంపై టిడిపి అసత్య ప్రచారం తగదు...

### వైసీపీ నాయకులు

**విశాలాంధ్ర-ఉరవకొండ** : ఈనెల 16వ తేదీన ఉరవకొండ వ్యవసాయ డివిజన్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై టిడిపి పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం తగదని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదంపై సిబిఐ తో విచారణ జరిపి దోషులను గుర్తించాలన్నారు. రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ కూడా విచారణకు ఆదేశించి వాస్తవాలను వెల్లడించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పోలీసులు కూడా ప్రాథమిక విచారణ జరిపి ప్రమాదం వల్లే ఈ సంఘటన జరిగిందని చెప్తున్నప్పటికీ కొంతమంది టిడిపి పార్టీ నాయకులు వాస్తవాలను తెలుసుకోకుండా వైసీపీ పార్టీ పై బురద జల్లడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విఫలమైన కూటమి ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించడానికి రాష్ట్ర స్థాయి నుంచి కింద స్థాయి వరకు ఏ చిన్న సంఘటన జరిగిన వైసిపి పార్టీకి అంటగట్టడం పనిగా పెట్టుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి అసత్యాలను మానుకుని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు అశోక్ కుమార్, బసవరాజు, ఓబన్న, ఎర్రి స్వామి రెడ్డి, ఈడిగ ప్రసాద్, వేమన్న, జోగి వెంకటేశులు, గోవిందు, ఆసిఫ్, సిద్ధు, మీరంబాషా, పచ్చి రవి పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**విశాలాంధ్ర- పెనుకొండ** : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ సీడ్ యాప్ సంయుక్తంగా సీసీటీవీ ఇన్సులేషన్, మొబైల్ రిపేరింగ్ కోర్సెస్ మరియు కమ్యూనికేషన్ స్కిల్ కోర్సులు మరియు కంప్యూటర్ బేసిక్ నాలెడ్జ్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు,జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 10వ తరగతి ఇంటర్ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ ఆ పైన చదివిన వారు ఈ కోర్సులను నేర్చుకోవడానికి అర్హులు అని అన్నారు. ఆసక్తి ఉన్న యువతి యువకులు తమ ఆధార్ జిరాక్స్ కాపీ తో పాటు ఆధార్ కార్డుకు లింక్ కలిగి ఉన్నా నెంబర్ కలిగి ఉండాలి. కోర్సు నాలుగు నెలలు ఉంటుందని శిక్షణ అనంతరం వారు పొందే సర్టిఫికేట్ ద్వార ఉద్యోగ అవకాశాలు మరియు సొంత వ్యాపారాలు చేసుకోవడానికి బ్యాంకు లోన్ సౌకర్యం కూడా కలగజేస్తామన్నారు. ఆసక్తి కలవారు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ సాయిగణేష్ సెల్ 9966682246ను సంప్రదించాలని కోరారు.

## చకచకా విగ్రహాల సుందరీకరణ పనులు

**విశాలాంధ్ర-పెనుకొండ** : పెనుకొండ పట్టణంలోని గాంధీ సర్కిల్లో గాంధీ విగ్రహానికి సుందరీకరణ పనులను మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు సౌజన్యంతో పనులు జరుగుతున్నాయి. నూతనంగా ఇనుప మెట్లను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుంది, ఈ పనులను పర్యవేక్షించిన టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు,నాయకులు కురబ నంజుండ, త్రివేంద్ర నాయుడు, బోయ నంజుండ,బిజెపి హనుమంతు, చెనరాయుడు, మంజునాథ్, శ్రీకాంత్, గోపాల్, సాయి తదితరులు

## వేసవిలో తాగునీటి కోసం అల్లాడుతున్న కోతులు ..

**విశాలాంధ్ర-గుడిబండ** : వేసవి కాలం ప్రారంభమవ్వడంతో ఎండలు దంచి కొట్టడంతో మండల కేంద్రంలో నివాసముంటున్న వానరులు (కోతులు) తాగునీటి కోసం అల్లాడిపోతున్నాయి ఈ క్రమంలో అడవిలో ఉండాల్సిన (వానరులు) కోతులు పట్టణ కేంద్రంలో తిష్ట వేశాయి.వానరులకు ఆహారం నీరు అందక విలవిలలాడుతున్నాయి. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ సర్కిల్లో ఓ కోతి వాటర్ బాటిల్ మూత తీసి నీళ్లు తాగి దాహం తీర్చుకున్న దృశ్యం చూపరులను కలచివేసింది.వన్యప్రాణుల కోసం సంబంధిత అధికారులు ప్రత్యేకచొరవ తీసుకొని వాటికి తాగునీటి తొట్టెలను ఆహారం ఏర్పాటు చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతిభ వికలాంగుల సొసైటీ లీగల్ క్యాంప్



**విశాలాంధ్ర-రొద్దం** : స్థానిక టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో వికలాంగుల చట్టాలు మేనరిక వారి పడుతున్న అవస్థలు బాధలు గురించి అవగాహన నాటికను ప్రదర్శించారు. కార్యక్రమంలో మేనేజర్ జయశ్రీ కోఆర్డినేటర్ గణేష్ ప్రతిభ డైరెక్టర్ సుబ్బారాయుడు మిలిత సిబ్బంది పాల్గొన్నారు.

## విలేకరిని బెదిరించిన వారిపై చర్య తీసుకోవాలి

**విశాలాంధ్ర-గార్లదిన్నె** : మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన చాకలి కాశి విశ్వనాథ విశాలాంధ్ర విలేఖరిగా సేవలందిస్తున్నారు ఇతను గత కొద్ది రోజులు కిందట స్థానికంగా ఉన్న కొంతమంది గ్రావెల్ అక్రమంగా తొలుతున్నారని వీఆర్‌ఓకి తెలియజేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇళ్ల నిర్మాణం గురించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజుని సమాచారం కోసం అడగక వీళ్ళు వారిపై అధికారులకు సమాచారం ఇవ్వకుండా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చారు. వారు విలేఖరి తండ్రికి బెదిరింపు ఫోన్ కాల్స్ చేశారు. బుధవారం ఎంఆర్‌ఓకి టీడీపీ నాయకులకు కొమ్ముకాస్తున్న పంచాయతీ అధికారులు వీఆర్ఓ మల్లీశ్వరి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాజుపైన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు. బెదిరించిన నాయకుడిపైన ఎస్ఐకి అర్జీ ఇచ్చి కేసు ఫైల్ చేయాలని కోరారు. చర్యలు తీసుకోలేని లేని పక్షాన సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అని ఎంఆర్ఓ కార్యాలయాల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని, కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి కలసిన వైసిపి ముఖ్య నాయకులు ..

విశాలాంధ్ర, గుడిబండ : వైసీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్పతో పాటు నియోజకవర్గంలోని వైయస్సార్సీపి ముఖ్య నాయకులతో తాడేపల్లి వైసిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మడకశిర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను వివరించినట్లు సర్పంచ్ తిప్పేస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం వైయస్సార్సీపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ మాజీ మంత్రి హెచ్‌బి నరసేగౌడ్ అల్లుడు రంగేగౌడ్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నట్లు తెలిపారు.

## శక్తి యాప్ సేవలు సద్వినియోగం చేసుకోండి ..

**విశాలాంధ్ర -అనంతపురం క్రైం:** శక్తి యాప్ మహిళలు, బాలికలు రక్షణకు ఎంతగానో ఆపద సమయంలో ఉపయోగపడుతుందని శక్తి యాప్ ఆవశ్యకత,ప్రాధాన్యత గురించి పాఠశాల,కళాశాల విద్యార్థులకు శక్తి బృందాలు విస్తృతస్థాయిలో పోలీసులు ఆయా స్టేషన్ల పరిధిలోని పాఠశాలల్లో అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు భద్రత రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలను శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర ఇతర వివరాలు గురించి విస్తృతస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ టీమ్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలు కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్ ఓ ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీయొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు.

## సౌచాలయాలు లేక ఇబ్బందులు..

గుడిబండలో నిరుపయోగం మారిన మరుగుదొడ్లు

**విశాలాంధ్ర-గుడిబండ** : మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సౌచాలయాలు నిర్మించాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు. మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం నిత్యం వందలాదిమంది వస్తూ వెళుతుంటారు. అలాగే బుధవారం, శుక్రవారం జరిగే సంతకు కొన్ని వేలమంది వ్యాపారం నిమిత్తం వస్తుంటారు. వారు కనీసం సౌచాలయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఆర్టీసీ సంస్థ నిర్మించిన సౌచాలయా నిరుపయోగంగా మారడంతో మహిళలకు అందుబాటులో లేకపోవడంతో వారి బాధలు వర్ణనాతీతం. మండల కేంద్రంలో పశువుల సంత కూరగాయల సంత రూపంలో లక్షల్లో ఆదాయం వస్తున్న ప్రజలకు కనీస అవసరాలు కల్పించడంలో మండల ఉన్నత అధికారులు అధికారులు తీవ్రంగా విఫలం అవుతున్నట్లు మండల ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండలాధికారి, విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని సౌచాలయాలు ఏర్పాటు చేయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## డ్రైనేజీ నీళ్లు ఎలా పోవాలి..

**విశాలాంధ్ర-కనేకల్** : కనేకల్ గ్రామంలో ఎక్కడ చూసినా మురికి నీరుతో చెత్తాచెదారంతో దుర్గంధంతో నిండిపోయి డ్రైనేజీ కాల్వలు నుండి పుట్టుకొని వస్తున్న దోమలు, జ్వరంతో ప్రజలు అల్లాడి పోతున్నామని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తపరిచారు. కొన్ని రోజులుగా ఈ డ్రైనేజీ కాలువలో ఎక్కడ చూసినా దుర్గంధంతో నిండిపోయి ఉన్నాయి, మాల్యం కు వెళ్లే దారిలో ఉన్న వన్నయి జిన్న దగ్గర నుండి కప్పు గుంతల చివరి వరకు ఈ డ్రైనేజీ కాలువలు చెత్త చెదారంతో మురికి నిండిపోయి దుర్గాధంతో కంటితో చూడడానికి అసహ్యంగా నిండి పోయి ఉన్నాయి, వీటిని చూస్తు చూడనట్ల అధికారులు వెళుతున్నారని అక్కడున్న ప్రజలు తెలిపారు. ఆ దుర్గంధంతో ప్రజలందరూ దోమలతో అల్లాడి పోతున్నారు, అందులో నుంచి పుట్టుకుని వస్తున్న దోమల నుండి విష జ్వరాలు కూడా వస్తున్నాయని అక్కడున్న ప్రజలు తెలుపుతున్నారు, అస్తవ్యస్తంగా పంచాయతీ తయారైంది. సర్పంచ్ నిర్లక్ష్యంగా ఉంటే ఇలాగే ఉంటుందని పలువురు బహిరంగం గానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలకు అంతరాయం

**విశాలాంధ్ర-నార్పల:-** మండల కేంద్రంలోని 15 రోజులు నుంచి ఆధార్ సేవలు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ ఆధార్ సేవలు ఎక్కువ అంతరాయం ఏర్పడటం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆధార్ సమస్యను గుర్తించి ప్రత్యేక ఆధార్ సెంటర్ కేటాయించాలని సిపిఐ పార్టీ కోరడం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పోస్ట్ ఆఫీస్ దగ్గరికి వచ్చి ఆధార్ సెంటర్ పనిచేయడం లేదని తిరిగి వెళ్లడం జరుగుతుంది. ప్రతిరోజు ఇలా దాదాపుగా వందమంది నిత్యం వస్తూ సర్వర్ పనిచేయడం తిరిగి దీనికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.అధికారులు వెంటనే స్పందించి ఆధార్ సెంటర్ పనిచేసే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

## వీధి సమస్యలపై కలెక్టర్‌కి ఫిర్యాదు

**విశాలాంధ్ర-గుంతకల్:** గుంతకల్ పట్టణంలో వివిధ సమస్యలపై జిల్లా కలెక్టరకు మున్సిపల్ చైర్ పర్సన్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతపురం కలెక్టర్ వినోద్ కుమార్.ని మర్యాదపూర్వకంగా కలిసి, గుంతకల్ మున్సిపల్ చైర్మన్ భవాని, వైసీపీ యువ నాయకుడు గాదిలింగేశ్వర బాబు (చిన్నబాబు), గుంటకల్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా గుంతకల్ మున్సిపల్ చైర్మన్ భవాని మాట్లాడుతూ, గుంతకల్ పట్టణ రిజర్వాయర్ భూములు అన్యాక్రాంతానికి గురి కాకుండా చూసుకోవాలని సర్వేయర్ ద్వారా సర్వే చేపించి రిజర్వాయర్ భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గుంతకల్ శానిటేషను నీటి సంబంధించి వివిధ సమస్యలపై చర్చించారు. మున్సిపాలిటీ కాంట్రాక్టర్లు సంబంధించి వివిధ బిల్లు, పనులకు ఆటంకాలు కలగకుండా చూసే విధంగా కోరారు. సానుకూలంగా స్పందించారు.

## విజ్ఞాన విహార యాత్రకు ఇద్దరు ఎంపిక

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్:** ఈనెల 20,21వ తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగిపే విజ్ఞాన విహార యాత్ర కార్యక్రమానికి బొమ్మనహాళ్ మండలంలోని లింగదహాళ్ హైస్కూల్ పాఠశాలలో 9వ తరగతి చదివే జి.గంగోత్రి, పి.హరికీర్తిలు ఎంపికయిన్నట్లు ప్రధానోపాధ్యాయులు టి.లత తెలిపారు. జనవరి 2వ తేదీన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఇద్దరు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరచడంతో జిల్లా స్థాయి ప్రాజెక్ట్ నమూన లాన్సర్ బాస్టార్ సెక్యూరిటీ సిస్టమ్ కార్యక్రమానికి ఎంపికయ్యారన్నారు. అక్కడ జరిగిన జరిగిన పోటీల్లో విశేష ప్రతిభ కనబరచటంతో జిల్లా కలెక్టర్ వినోదుకుమార్, డీఈఓ ప్రసాద్బాబు బెంగళూరులో జరిగే విజ్ఞాన విహారయాత్ర అనే కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 20,21వ తేదల్లో జరిగే విజ్ఞాన విహారయాత్ర కార్యక్రమంలో గంగ్రోతి, హరికీర్తి ఇద్దరు విద్యార్థులతో కలిసి జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు కె.ఎస్ కిరణ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు

## రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

**విశాలాంధ్ర-బొమ్మనహాళ్** : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని బొమ్మనహాళ్ తాహసిల్దార్ మునివేలు అన్నారు. బుధవారం మండలంలోని నేమకల్లు, హరేసముద్రం గ్రామాలలో భూ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో తహసిల్దార్ రైతులతో కలిసి పర్యటించారు. అనంతరం అయన మాట్లాడుతూ నేమకల్లు, హరేసముద్రం గ్రామాల రెవిన్యూలో రైతులకు పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయెగపడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు, లింక్ డ్యాక్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ స్టాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీకాంత నాయక్, సర్వేయర్ రవితేజ, వీఆర్వోలు నరసింహులు, నాగరాజురావు తదితరులు పాల్గొన్నారు.

## 38 సార్లు రక్తదానం చేసిన కారు డ్రైవర్ కృష్ణ

**విశాలాంధ్ర-ఉరవకొండ** :ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడా నికి వారి ప్రాణాలను కాపాడదానికి ఉరవకొండ పట్టణానికి చెందిన కారు డ్రైవర్ కృష్ణ 38 సార్లు రక్తాన్ని దానం చేశారు. బుధవారం అనంతపురా నికి చెందిన ఆటో డ్రైవర్ భార్య శిరీష అనే మహిళను డెలివరీ కోసం అనంత పురం ప్రభుత్వాసు పత్రికి తీసుకొచ్చారు పరీక్షించిన డాక్టర్లు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమని చెప్పడం తో సమాచారాన్ని అందుకున్న డ్రైవర్ కృష్ణ వెంటనే అనంత పురానికి చేరుకుని ఓ పాజిటివ్ రక్తాన్ని ఇచ్చి ప్రాణాలు కాపాడాడు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ కుటుంబాలు కృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధి పనులు పరిశీలించిన సిపిఎం నాయకులు..

**విశాలాంధ్ర-ఆత్మకూరు** : మండల పరిధిలోని ఒడ్డుపల్లి పంప నూరు గ్రామాలలో సిపిఎం నాయకులు ఉపాధి పనులు పరిశీలించారు. కూలీలకు వున్న సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ చంద్రశేఖర్ రెడ్డి ఆత్మకూరు మండల కార్యదర్శి శివ శంకర్, చంద్రిక, రామాంజనమ్మ, రామయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 వారాల నుంచి పనులకు వెళుతున్న ఉపాధి కూలీలకు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా బిల్లులు రాలేదని, 8 వారాల పని చేసినటు వంటి ఉపాధి కూలీలకు బిల్లులు పడకుంటే వాళ్ల కుటుంబ జీవనం ఎలా కొనసాగుతుందని అధికారుల తీరును దుయ్యబట్టారు. అలాగే పని చేసిన 15 రోజులలోగా బిల్లులు చెల్లించని యెడల పరిహారం ఇవ్వాలని చట్టం చెబుతున్నా చట్టాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ఉపాధి హామీ కూలీలకు పనిముట్లు,గడ్డపారలు గంపలు తాగునీరు, రవాణా చార్జీలు గడ్డపార పదునకు వంద రూపాయలు గంపకు పది రూపాయలు చెల్లించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎండాకాలం నేలలు గట్టిగా ఉండటం వల్ల ప్రభుత్వం చెప్పిన ప్రకారం కూలి పడలేదని అందుకోసం కూలీలకు అనుకూలమైన పనులు కల్పించి రోజు కూలి 600 రూపాయలు వచ్చే విధంగా అధికారులు చూడాలని విజ్ఞప్తి చేశారు. మొదటి నుండి ఉపాధి పనులకు వెళుతున్న కూలీల జాబు కారులను కూడా రద్దు చేశారు. వీటిని రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని మహిళా కూలీలు వాపోయారు. గ్రామంలో ఉగాది పండుగ సమయంలో ఒక పక్కన బిల్లులు రాక , తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకున్న పాపాన పోలేదు. అందువలన జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న ఆరువారాల ఉపాధి బిల్లులు పనిముట్లు సౌకర్యాలు గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని లేనిచో ఆందోళన చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.